

# తీరని కోరిక

రచన

"వాలేకార్"

చరాచర జగతిలో ప్రాణమున్న ప్రతి మనిషిలోను మనసుంటుందని అందరికి తెలుసు_

ఆ మనసులో ఏ మర్మం దాగుందో ఎవ్వారికీ తెలీయదు!

అఖిల విశ్వమంతా మట్టేనని అందరికి తెలుసు_

ఆ మట్టి పొట్టలో ఎందరు మహానుభావులు శాశ్వతంగా నిద్రిస్తున్నారో ఎవ్వరికేం తెలుసు? అదే సృష్టి యొక్క రహస్యం.

సృష్టిలోని ప్రతి ప్రాణి బాల్యము సర్వ సాధారణంగా అటు సుఖం_ఇటు సంతోషాల మధ్యనున్న ఊయలలో అటు ఇటు ఊగుతూ ఉంటుంది. కాని అందుకు సూర్యం దురదృష్ట వంతుడనే చెప్పాలి.

చిన్నప్పుడే తల్లి తండ్రులను పోగొట్టుకొని, తన కెవ్వరూ లేక తనెవ్వరికీ కాక అనాధుడైన సూర్యం ఒంటరిగానే జీవన దండయాత్ర చేస్తున్నాడు!

తెల్లవారుఝామునే లేచి, రోడ్ పైనున్న పేద నంతా ఏరి పిడకలు చేసి అమ్ముతూ భుక్తాయాసం తీర్చుకుంటూ జీవితాన్ని గడుపుతున్నాడు.

అలాంటి బ్రతుకు బాటలో బాటసారిగా ప్రయాణిస్తున్న సూరి, ఆ రోజు పిడకలు తొందరగా అమ్ముడుపోయి, అనుకొన్న దానికంటే ఎక్కువ లాభం వచ్చిందన్న సంతోషంతో గెంతులేస్తూ తన చిన్న తాటాకుల ఇల్లు చేరుకున్నాడు.

తలుపుపై చేయి వేసిన సూరి కరెంట్ షాక్ తిన్న వానిలా తృళ్ళి పడ్డాడు. తను వెళ్ళే ముందు తలుపు

గొళ్ళెం వేసి వెళ్ళాడు 'కాని' ఇప్పుడు ఓరగా తీసి వుంది. ఆశ్చర్యంగా అనుమానంగా తలుపును త్రోసిన నూరికి ఎదురుగా కనబడ్డ ఆ దృశ్యాన్ని చూసి నిర్ఘాంత పోయాడు.

ఓ మూలలో కటిక నేలపై మూల్గుతూ ఎవరో ఓ చిన్న ఆడపిల్ల వణుకుతూ పడుకొని వుంది.

ఎవరా అని దగ్గరకెళ్ళి చూసిన నూరికి ఆ అమ్మాయి ఎవరైనది తెలియదు, ఎంత ఆలోచించినా ఆమెను మున్నెన్నడూ ఒక్కసారైనా చూసినట్టు జ్ఞాపకం లేదు.

ఎవ్వరూ లేనిది చూసి ఓ కొత్త అమ్మాయి తన ఇంటి తలుపులు తీసి లోపల పడుకునేందుకు ఎంత ధైర్యం అనుకున్నాడు కోపంగా.

నూరి ముఖాన్ని చూడగానే భయకంపితురాలైన ఆ అమ్మాయి బేలంగ ముఖం పెట్టి కళ్ళల్లో నీరు నింపుకుంది!

ఏయ్! ఎవరు నువ్వు? అడిగాడు నూరి.

సమాధానం రాకపోయేసరికి, మరింత కోపంగ ఏయ్! నిన్నే అడుగుతుండలే ముందు అన్నాడు కటువుగా.

అప్పటికి ఆ అమ్మాయి సమాధానం చెప్పక లేవకపోవడంతో తనే ముందుకెళ్ళి ఆమె చేయి పట్టుకొని కసిగా లాగాడు.

ఆమె చేతిని స్పృశించి నూరి తృళ్ళి పడ్డాడు. ఆమె చేయి మహా వేడిగా ఉంది తీవ్రమైన జ్వరంలో భయంగా దీనంగా తన్నే చూస్తున్న ఆమెను ఆ పరిస్థితిలో చూడగానే నూరికి మనస్సు చలించి ఆమెపై జాలి ఏర్పడింది!

చూడమ్మాయ్! ఇంత జ్వరంలో వున్న దానివి ఇల్లు వదలి ఎందుకొచ్చావ్? నాకు ఇల్లు లేదు! అంది ఎంతో హీనమైన స్వరంతో.

అయితే మీ అమ్మ నాన్న ఎక్కడున్నారు??

నాకు అమ్మ-నాన్న ఎవ్వరూ లేరు!!

ఏమిటీ! నీకూ అమ్మ నాన్న ఎవ్వరూ లేరా?

ఎందుకో ఆ క్షణంలో ఆ అమ్మాయి పరిస్థితి చూసిన నూరికి ఏదో తెలియని బాధ అతని గుండెల్లో ఎగ్రాకి నరనరాలు జివ్వున లాగినట్టు బాధ పడ్డాడు!

నీ పేరేమిటి?

సరళ!


ఇక్కడికెలా చేరావ్?

... ... ... ...


చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము చక్కని అమరిక.

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధిచెందినది.
అన్నివిధములైన కలర్ కమలములూ
మావద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.




: తయారించువారు :

NOVEL DIAMOND WORKS
WEST RANI ST., : : TIRUCHIRAPALLI-8.

సరళ జ్వరంతో బాధపడుతున్నావుగాని నీకేం భయంలేదు కాసేపు మాట్లాడకుండా పడుకొని నిద్రపో లేచిన తరవాత మాట్లాడుకోవచ్చు!

నూరి నోటినుండి ఆ మాటలు వెలువడగానే సరళ జీవం లేచి వచ్చినట్లై బాధగా మూల్గి బరువుగా కను రెప్పలు మూసుకుంది!

అప్పుడప్పుడే మసక చీకటి ముసురుకుంటున్నది. నిర్మలంగా నిద్రపోతున్న సరళ ముఖంలోకి చూస్తున్న నూరి, ఈమె గూడ తనలాంటి అనాథేకాబోలు అను కొన్నాడు. భగవాన్! ఇంత చిన్న వయసులోనే తల్లి తండ్రులకు దూరం చేసి అనాదులుగా చేసి ఎడారిలో త్రోసేందుకు మేము నీకేం అపకారం చేశాము? వికశిం చని పువ్వులు కోసి రెమ్మలు లాగేస్తే ఆ పువ్వులకు విలు వేముంటుంది!

తల్లి తండ్రులు లేని పిల్లలు ఎడారిలో పూసిన పువ్వులు. ఆదరణలేక అంతమై పోవలసిందేనా, అనుకొని ఆవేధన నిండిన గుండెనుండి ఓ నిట్టూర్పు వదిలాడు.

సరళ మెల్లిగా అటునుండి ఇటుకు కదిలింది.

సరళా! పిలిచాడు ఆప్యాయతగా తల నిమురుతూ!

సరళ జ్వరం కాస్త తగ్గుస్థాయి పట్టింది! నూరి మనస్సులో ఆశాజ్యోతి వెలిగింది.

మళ్ళీ పిలిచాడు సరళను అతి మృధువుగా!

బరువు నిండిన కనురెప్పలను మెల్లగా తెరచి ఏమి టన్నట్టు చూసింది!

చీకటి పడుతున్నది కాస్త ఏమైనా తింటావా?

తింటానన్నట్టు తలాడించింది సరళ.

అయితే బయటికెళ్ళి ఏమైనా తెస్తానుండు అని చర చరా బయటికెళ్ళాడు నూరి.

కాసేపటికి చేతులనిండ పొట్లాలతో వచ్చిన నూరి సరళా ఇవిగో ఇవి తినేసి నీళ్ళు త్రాగు అన్నాడు పొట్లా లను సరళ చేతికిస్తూ.

ఆనందపడి పొట్లాలను అందుకొని అపురాపురుమంటు తింటున్న సరళను చూస్తూ వుండిపోయిన నూరి, పాపం ఎన్ని రోజులైందో తిండి తినక అనుకున్నాడు.


ఖుత్తాయాసం తీరి ఆత్మారాముడు కాస్త సుఖించ

MAHENDRA


పంపులు - మోటారులు.

మీరు....

ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను అమర్చండి.

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3 ఫేస్, మోనోబ్లాక్స్ కప్పల్ సెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరుకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించబడినది.

: వివరములకు :

ఫోన్ : 30138 గ్రామ్స్ : "మహీపంప్"

MAHENDRA ENGINEERING WORKS

PULIYAKULAM-COIMBATORE 641037

గానీ మనసు పదటపడి జీవం శక్తిని పుంజుకుంది. కాసేపటికి ఇక నేను వెళుతానని లేచింది సరళ.

నీకెవ్వరూ లేరన్నావుగా మరి ఎక్కడికి వెళుతావ్ ఇంత రాత్రిలో అన్నాడు ఆశ్చర్యంగా.

ముఖాన్ని ప్రక్కకు త్రిప్పుకొన్న సరళ ఏమో ఎక్కడికి వెళ్ళాలో ఎక్కడికి వెళుతానో నాకే తెలియదు.

ఆ మాటలు సూరి గుండెల్ని పిండి చేశాయి.

జీవన సాగరంలో ప్రతి వ్యక్తి అడుగడుగున పుట్టెడు సమస్యలతో ఎదురీదుతుంటాడు. ఆ జీవన సాగరంలో ఎంత నేర్చిన గజ ఈతగాడైననూ సుడులో పడిలో పడగానే అగమ్యస్థాన గోచరమైనప్పుడు తల్లక్రిందులు కావడం నిశ్చితమే. ఏ క్షణానికి ఏమి జరుగుతుందో ఏ నిమిషానికి ఏమవుతాడో ఎవ్వరికీ తెలియదు అదే సృష్టిలోని రహస్యం అనుకున్నాడు.

చూడు! సరళ నాకు తెలియక అడుగుతున్నాను. ఊరిలోనున్న అంతంత పెద్ద భవనాలు వున్న ఏ ఇంటి అరుగు పైనైననూ పడుకోకుండా ఈ మురికి వాడలో ఎలాగొచ్చావ్?

పెద్ద పెద్ద భవనాలా, అంది విచారంగా ముఖం పెట్టి.

వాళ్ళకు పెద్ద భవనాలు వుంటాయిగాని దానికితగ్గట్టు పెద్ద మనస్సులు మాత్రం ఉండవు. పేదవాళ్ళ దీనస్థితి పేదవాళ్ళకే అర్థమవుతుంది. అందుకే ఈ చిన్న గుడిసెల్లోకి భిక్షానికి వచ్చాను.

రెండు రోజులు వరసగా తిండి లేని కారణంగ అడుక్కోవటానికి కూడ శక్తి కోల్పోయి అలాగే ఈ ఇంటి ముందు చతికిల బడ్డాను. కాసేపటికి వళ్ళు




సరైన కొలత-చక్కని అల్లిక
విటికి ప్రసిద్ధి చెందినదీపేర్లు

* విన్ టాప్.
* పారాడైస్.
* స్టార్ టాప్.
* మిని పారాడైస్.

మరియు ఇంటర్ లాక్ రకాలు తయారిస్తున్నాము.

ఏజెంట్లు లేని ఊళ్లలో ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

**MANEKSHAW HOSIERY MILLS**

24/3, AVANASHI ROAD, TIRUPUR – 638602.

తెలియని జ్వరం వచ్చి చలికి వణక పుట్టింది. నడిచే ఓపిక లేక చలికి దడదడ వణుకుతున్న నాకు నీ ఇంటికి తాళంలేక పట్టి గొళ్ళెం పెట్టి వుండడం కనబడి కొండంత ఆశ కలిగింది. తరువాత ఎవరైననూ వచ్చి అడిగితే సాధీన పరిస్థితి చెప్పుకోవచ్చుననుకొని ముండి ధైర్యంతో సాహసించి లోపల కొచ్చాను.

చూడు సరళ నువ్వీ పరిస్థితిలో ఎక్కడికో వెళ్ళి పోవడ మెందుకు? నేను నిన్ను ఇక్కడే వుండమంటే వుండేందుకు నీకేమైన అభ్యంతరమా?

లేదన్నట్టు తలాడించింది సరళ!

అయితే నువ్వు నా దగ్గరే వుండిపోతావా??

ఉంటాను!!

"సూరి మనస్సు తృప్తిగా నిండింది"

మరి నీ పేరు చెప్పలేదే?

నా పేరు సూర్యం!

మీ అమ్మా నాన్న??

ఆ మాటకు జీవం లేని నవ్వొకటి నవ్వాడు సూరి.

ఎవరూ లేని దౌర్భాగ్యుణ్ని. పుట్టకముందే తండ్రిని పోగొట్టుకొని పుట్టగానే తల్లికి దూరమైన అదృష్ట హీనుణ్ని!!

అయితే మరింకెవరూ లేరా?

ఇంతవరకూ ఎవ్వరూ లేని జీవితాన్ని గడిపాను. ఒంటరిగా బ్రతికే నాకు ఇప్పుడు నువ్వు తోడుగా వుంటావని భావిస్తున్నాను నీ వారనుకునేవారు ఎవరూ లేని నువ్వూ నా అన్న వారనేవారెవరూ లేని నేను మన ఇద్దరికీనూ అగమ్యస్థానం చూపెట్టిన దేవుడే మన ఇద్దర్ని జత కలిపి ఒకరికొకర్ని తోడు నీడగా చేశాడు. దేవుడు సంకల్పంతో కలిపిన ఈ మనిద్దరి స్నేహాన్ని ఎప్పటికీ విడిపోకుండ జీవితాంతరమూ ఇలాగే వుందాము. సూరి మంచి మనస్సుతో ఆప్యాయతంగా అన్న మాటలకు ఉబ్బి ఉబ్బి పోయిన సరళకు ప్రతి అణువు ఆనందంగా పరవశిస్తూ ఆ ఆనందమంతా బాష్పాలుగా మారి కట్టు తెగిన గోదావరిలా కళ్ళనుండి ప్రవహించగానే సూ...రీ అంటూ అతని వక్షస్థలంపై వాలిపోయింది.

అతి లేతకరమైన సరళ చెక్కిళ్ళపై చేయివేసి కన్నీళ్ళను తుడుస్తూ సంతోషంగ గుండెలకు అద్దుకున్నాడు సూరి.

గుండెలపై నుండి మెల్లిగా తలెత్తి సరళ_

ఇంత చిన్న వయసులోనే అన్ని జీర్ణించుకొన్న సర్వజ్ఞుడిలా మాట్లాడుతున్నావే ఇవన్నీ ఎప్పుడు నేర్చుకున్నావ్?

నేర్పా! జీవిత పాఠం ఒకరు నేర్పితే లభ్యమయ్యేది కాదు సరళా, జీవించే ప్రతి ప్రాణికి అనుభవంతోనే గుణపాఠం అలుముకుంటుంది.

లేగ దూడ పుట్టగానే అంభా అని పిలుస్తుంది.

పుష్పం వికసించగానే పరిమళాలను విరజల్లుతుంది.

అడవిలోని నెమలి ఆరవిచ్చుకొని నాట్యం చేస్తుంది.

కొమ్మలోని కోయిలమ్మ గొంతులో కమ్మదనం ఇమిడి వుంటుంది, వాటన్నిటికి అన్నన్ని ఎవరు నేర్పారు సరళా! అంతా సృష్టి మాయే. అఖిల చరాచర జీవకోటి యావత్తు



సృష్టి మాయలతోనే నడుస్తుంది. సృష్టి లేనిదే విశ్వమే లేదు.

నేనడిగింది సృష్టి గురించి కాదు సూరి, నీ చదువు గురించి.

చదువా! అన్నాడు ఓ చిరునవ్వు నవ్వి.


చిన్న తనంలోనే సమస్తమూ కోల్పోయిన నాకు చదువు చెప్పించే బడంటే ఎలాగుంటుందో ఇంతవరకు చూడనేలేదు!


"లేదు సూరి నువ్వు ఏమాత్రమూ చదవ దంటే నా మనసుకు నమ్మకం లేదు."

సరళ నువ్వు నమ్మినా నమ్మక పోయినా నేను చెప్పినది మాత్రం "సత్యం" నేనూ అతి చిన్న వయసులో నీలాగు ఇంటింట భిక్షమెత్తుకొని బ్రతికేవాణ్ని. ఓ రోజు భుక్తికి ఏమీ దొరకక ఆకలితో అలమటిస్తూ నడిచే శక్తిని కోల్పోయి ఈ ఇంటి ముందుకొచ్చి స్పృహ తప్పి పడిపోయాను అప్పుడు ఈ గుడిసెలో నున్న ఓ యోగి నన్ను చూసి నాపై జాలి తలచి చేరదీసి ఆదరించాడు. ఆ మహాత్ముడు నా దీన పరిస్థితి విని నన్ను తన దగ్గరే వుంచుకొని తన మనసునే గుడిగా చేసి ఆ గుడిలోనున్న బడిలోనే నాకు పాఠాలు నేర్పేవారు. కాని అదృష్ట హీనులకు అన్నీ కష్టాలేనన్నట్లు నేను చేరిన కొద్ది రోజులకే ఆ మహాత్ముడు ఈ ఇల్లు నాకు వదిలేసి నన్ను వంటరి వానిగా చేసి వెళ్ళిపోయాడు. కాల వాహిని చక్రాల క్రింద పడి అతని ఆత్మజ్యోతి ఆరిపోయింది. ఆ మహా పురుషుడు పోయినప్పటినుండి అతడు నేర్పిన ఎన్నో బ్రతుకు మార్గంలో నేను తప్పనిసరిగ ఈ వృత్తిలో బ్రతుకుతూ వచ్చాను.

ఆ రోజంతా ఒకరి జీవిత విషయాలు ఒకరు తెలుసుకొని ఒకరికి ఇద్దరుగా ఒకరి ఒడిలో ఒకరు ఒదిగి నిద్రపోతున్న వారికి ఎప్పుడు తెల్లవారిందో ఎవరికి తెలియదు.

సరళకు జ్వరం పూర్తిగా తగ్గిపోయింది.




బనియన్ల తయారీలలో
మాదొక ప్రత్యేకత.
అందుకే....
టిప్‌టాప్ బనియన్లు
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నవి.
"టిప్ టాప్"
బనియన్లు కొని ధరించి ఆనందించండి.
: తయారించువారు :
TIP TOP HOSIERY MFRS,
35/28, DHARAPURAM ROAD, TIRUPUR-4.

ఆ రోజు సూరికి వృత్తికి వెళ్ళడానికి ఎటూ కాక ఇద్దరూ తియ్యతియ్యని కబుర్లతో రోజు గడిపేశారు.

మరసటి రోజున తెల్లవార ఝామునే లేచి తన వృత్తి కోసం బుట్ట తీసుకొని పేడకై బయలు దేరిన సూరి సరళ కూడ తన వెంట వస్తానంది. సరళ మాట కాదనలేక సరేనని తన వెంట తీసుకెళ్ళాడు సూరి. ఇద్దరూ కలసి ఎంతో ఆసక్తి పోటీపడి పని పూర్తి చేసుకొని ఇంటి కొచ్చారు. ఇంటి దగ్గర ఎండిన పిడకలను బుట్టల్లోకి పేర్చుకొని ఇద్దరూ కలిసే అమ్మకానికి బయలుదేరారు!

రోజూ సూరి వెంట పనుల్లోకి వెళుతున్న సరళకు రోజులు గడిచే కొద్ది పని బాగా అబ్బిపోయింది. ఒకొక్క రోజున సూరి లేకుండానే తనొక్కతే వెళ్ళి పని పూర్తి చేసుకొచ్చేది సరళ.

ఇద్దరూ ఒకే ఒక్క వృత్తిలో వుంటే రోజులు గడవడం కష్టమనుకున్న సూరి, తను వేరే ఏదైనను చిన్న ఉద్యోగం చేయాలని నిశ్చయించుకున్నాడు. కాని పెద్ద పెద్ద చదువులు చదివి పట్టాలు చేత వుంచుకున్న వారే ఈ రోజుల్లో నిరుద్యోగ సమస్యలలో సతమతమౌతూ వుంటే ఏ చదువు రాని సూరికి ఏ వుద్యోగం దొరుకుతుంది. ప్రతి రోజు తిరిగి తిరిగి నిరుత్సాహపడని సూరికి ప్రయత్నం ఫలించింది. ఓ పేపర్ ఏజన్సీ దగ్గర పేపర్ అమ్మడానికి ఒప్పుకొన్నాడు.

ఊహ తెలిసినప్పటినుండి నిరాశ నిస్పృహల విహారికలా ఏకాంతంగా గడిపిన రెండు ప్రాణుల స్నేహం పెరుగుతూ ఆప్యాయిత ఆదరణల నీడలో ఒకరి సన్నిధిలో ఒకరు ఆడుతూ పాడుతూ పని చేసుకుంటూనే భవిషత్ జీవితం మహా వేగంగా సాగిపోతున్న కాల ప్రవాహంలో రెండు సంవత్సరాలు సముద్రంలో పడ్డ రెండు నీటి బిందువులులా కలిసిపోయాయి.

ఆ రోజు దీపావళి. ప్రతి ఇంటి మింట నున్న తారా మణుల దివ్య ప్రకాశంలా మిల మిల మెరుస్తూ అమావాస్యను అంతం ఘటిస్తూ కోటి చంద్రుల ప్రతిబింభాన్ని సృష్టిస్తూ ప్రతి ఒక్క బాలుల మనస్సులు మహానందంగా నిండి సంతోష రేఖలు విచ్చుకుంటున్నాయి.

ఆనాటి సాయంత్రం ఇద్దరూ క్రొత్త బట్టలతో ముస్తాబై కాలక్షేపానికని ఏటి ఒడ్డునున్న పచ్చికలోకి బయలుదేరారు. పచ్చికలో తనకెదురుగా కూర్చున్న సరళను కన్నార్పకుండా చూస్తూ కూర్చున్నాడు సూరి.

దీక్షగా తన వైపే చూస్తున్న సూరిని ఏమిటలా అంత దీక్షగా చూస్తున్నావ్? అడిగింది సరళ.

సరళ చేతిని తన చేతుల్లోకి తీసుకొన్న సూరి-

సరళా నా బాధను అర్థం చేసుకోలేవు సరళ. ఈ జన్మలో నా జీవితం ఒంటరిగానే అంత మవుతుందేమో అనుకొన్నాను. అనురాగ ఆప్యాయిత లేని ఈ చీకటి ఎడారిలో అలమటిస్తున్న నాకు "తమసోమా జ్యోతిర్గమయ' అన్నట్టు నీ స్నేహ మచ్చికలో మళ్ళీ నాలో తిరిగి ఆశయాలు చిగురింప చేశావు. ఈ మధురాతి మధురమైన మన స్నేహాన్ని ఎన్నటికి ఇలాగే వుండనివ్వు సరళ.

నువ్వు లేని నాడు అశాంతితో అలమటించే నా జీవితం నా భవిషత్ నా సంతోషమూ సర్వమూ అగ్ని పర్వతంలా దహించుకో పోతాయి. ఆ జ్వాలలో నా అంతర్యం అంతయూ దగ్ధ పటలం అవుతుంది. సరళా ఎన్నటికి నా నుండి దూరం కానని చేతిలో చేయి వేసి చెప్పు సరళ.

దుఃఖా పూరితమైన వచనలు సూరి నోటినుండి వెలు పలకు రాగానే అతడి పెదవుల్ని తన వేళ్ళతో మూసి వేసింది సరళ

సూరి ఇలాంటి సందేహాన్ని నీ అంతర్యలో మరెక్కడా స్థాన మివ్వకు సూరి! ఆనాడు నీ స్నేహ భాగ్యమే లభించి వుండకపోతే గ్రీష్మకాలపు అంతిమ సమయంలా నా జీవితం కణకణమూ శుష్కించి దగ్ధాత్మకమై నాలోని ప్రతి అణువూ ఎడారిలోని తప్త సైకత రేణువులా నిఖిల శూన్యంలోకి ఎగిసిపోయి వుండేది. చివరి దశ అంతిమ సమయంలో గాఢాంధ కారకూటంలో కొట్టు మిట్టాడు తున్న జీవితానికి మళ్ళీ క్రొత్త జీవితం ప్రసాధించి సస్యశ్యామలం చేశావు. అటువంటి నీ నుండి దూరమై సుఖ పడుతూ జీవించగలనా సూరి? ఎప్పటికి నేను నీ దాన్నే సూరి, నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. అంటూ సూరి బాహూ బంధంలో ఇమిడిపోయింది సరళ.

రెండు నదులు కలియకతో సంఘమం ఏర్పడ్డ రీతి కోటి వసంతాలపై శత కోటి శరచ్చంద్రికల ప్రభా వంతో ప్రకాశించినట్టు ఇద్దరి స్నేహ సంధిలో మరొక్క రెండు వసంతాలు వెనక్కు వెళ్ళాయి.

సాయంత్రం పనిలో నిముగ్ధుడై వున్న సూరికి ఉదయం





మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పని వారలచే తయారుచేస్తున్నాము.

✤

మల్లిస్సేరి బీడీలు

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.

✤

Grams : "MALLISSERI" Phone : 24031

**MALLISSERI BEEDI WORKS**

24/60, SULLIVAN STREET : : COIMBATORE-641001.

O.S.R.

ఇద్దరూ సినిమా పోగ్రాం వేసుకున్న మాట! అప్పుడే జ్ఞాపకం రాగానే చేతిలోనున్న పని తొందర తొందరగా ముగించుకొని అతి వేగిరంగా ఇల్లు చేరుకున్నాడు. అప్పటికి సరళ ఇంకా ఇంటికి రాలేదు రోజూ తనకంటే ముందుగానే ఇల్లు చేరుకొనే సరళ ఇంకా ఇంటికి రానందుకు కారణం తెలియక కాలుకాలిన పిల్లిలా పచార్లు చేస్తూ గుమ్మంలోనే వుండిపోయాడు.

సరళ ఆలస్యానికి నూరిలో ఆతృత ఎక్కువవుతూ మనసులో కంగారు పుట్టుకొచ్చింది అప్పుడే విశ్వజ్వాల రహితమైన నీలాకారం నల్లని కంబళిని కప్పుకోసాగింది. చివరకు వేచి వేచి తనే వేసారి సరళ కోసం వీధులకు ఎదురెళ్ళాడు. ఎంత వెధకినా విఫలమే అయింది. వెదికి వెదికి వేసారిన కాళ్ళరిగేలా తిరిగి ఆవేధన నిండిన మనసుతో అర్ధరాత్రి ఇల్లు చేరుకున్నాడు. ఆ రాత్రి అన్నం కూడ సహించక ఆవేధన నిండిన గుండెతో సరళను స్మరిస్తూ వుండిపోయాడు.

ప్రతి రోజూ పిడకలు అమ్మడానికి వెళుతున్న సరళ అందమైన విగ్రహం మృధువైన కంఠస్వరం, చిలక పలుకులాంటి ముద్దు మాటలు సరళ నడకలు భూపతి గారి దంపతులకు అమితంగా ఆకర్షించాయి. పిల్లలు లేని వాళ్ళకు సరళను చూడగానే పుత్ర వాత్సల్యం పుట్టుకొచ్చి తమకు పిడకలు అవసరం లేకపోయిననూ సరళ అందానికి ముగ్ధులైన వారు సరళతో పిడకల వాడిక పెట్టుకొని సరళ ఇంటికి రాగానే కావాలని కాసేపు అట్టే పెట్టుకునేవారు. సరళ జీవితగాధ విని ఆమె అనాధ అని తెలుసుకొని జాలిపడేవారు. రోజూ తియ్యని మాటలతో, మమతా మాధుర్యం కురిపిస్తూ మెల్లిగా మచ్చిక చేసుకున్నారు.


దంపతుల ఇరువురి ఆదరణ పొందుతున్న సరళ రోజులో చాలాసేపు వారి దగ్గర గడిపేది.

ఆ రోజు సరళ మామూలుగా పిడకలు మోసుకో రాగానే భూపతి దంపతులకు ఎదుకో బాధ కలిగింది. అతి చిన్న వయసులోనే ఇత కష్టాలను అనుభవిస్తున్న ఆ అమ్మాయిని చూసి ఇక మనసులోనున్న మాటను దాచుకోలేక పోయారు.

(4)


*There is Joy Where There is!!*

HIGH PRESSURE WATER SYSTEM



Sugijo

DEEP WELL PUMP SETS

JOTHI ENGINEERING WORKS

INDUSTRIAL ESTATE

MADURAI-7.

ATHMAS

పాపా రోజా నువ్వింత కష్టపడకపోతే ఇక్కడే మా దగ్గరే వుండిపోరాదు? నీకు మంచి మంచి బట్టలు కొనిపెట్టి నిన్ను స్కూల్‌లో చదివిస్తాం సరళ మాట్లాడలేదు!

బాగా ఆలోచించుకో సరళ ఎలాగూ నీకు అమ్మ నాన్న లేరు. మాకా పిల్లలు లేరు. ఎవరూ లేని నువ్వు ఎక్కడుంటేనేమి మా దగ్గరే వుంటే నీకు తల్లిదండ్రులు లేని కొరత తీరుతుంది. మాకు పిల్లలు లేని కొరత తీరుతుంది. నువ్వు మా కూతురులా మా దగ్గరే వుండిపోమ్మా?


వారి తియ్యని మాటలు వినగానే అర్థం శుభం ఎరగని ఆ లేత చిన్నారి మనసు చంచలితమై మనసులోనే ఆశల భవనాన్ని నిర్మించుకొని వెంటనే ఎన్నో తియ్యని కలలలో తేలిపోతు సరే ఉంటానని ఒప్పుకుంది.

అయితే నువ్వు ఇంతవరకూ వున్న ఆ వాతావరణాన్ని ఆ మనుష్యుల్ని మరచిపోవాలి. నీకు తెలిసిన ఇతర్లు ఎవ్వరితోనూ మాట్లాడకూడదు అందరి సంబంధాన్ని త్రెంచి వేసుకోవాలి ఏమంటావ్?

సరేనని తలాడించింది సరళ.

రాత్రి పగలు సరళ తపనలో చితికిపోతూ పిచ్చివానిలా తయారయ్యాడు సూరి. రోజులు వారాలు గడిచిపోతున్నాయి. గాని సరళ యొక్క జాడే తెలియలేదు! అతడిలో వున్న ఉత్సాహం కాస్త సన్నగిల్ల సాగింది. తన్ను విడిచి క్షణమైనా ఉండలేని సరళ ఇన్ని రోజులు ఎక్కడుందో ఏం చేస్తున్నదో ఎంత ఆలోచించినా అతడి అంతర్యానికి అంతు చిక్కలేదు ఉన్నట్టుండి మనసులో ఛళుక్కున ఓ సందేహం కలగగానే తృళ్ళిపడ్డాడు. కొంపదీసి సరళకు ఏ అఘాయిత్యమూ జరగలేదు గదా!

భగవాన్! అంతపని మాత్రం జరగనివ్వకు. సరళ జీవించే వుంటే ఎన్నటికైనా తప్పకుండా కనిపిస్తుందని ఆశిస్తాను, అదే వేళ నీ పరీక్షల ఘోర కోరల్లో చిక్కుపడితే ఈ జీవితంలో కనబడడమంటూ వుండదు. అందుకే సరళ ఎక్కడవున్నా సుఖంగా ఆరోగ్యంగా చిరంజీవిగా వుండేటట్టు ఆశీర్వాదించు భగవాన్

అంటూ దేవుని ప్రార్థనలో ఉండిపోయాడు.

సరళ పాత జీవితాన్ని మరపించే ప్రయత్నంలోనున్న భూపతి, సరళను రోజూ సినిమాలు బీచీలు షికార్లు త్రిప్పుతూ క్రొత్త క్రొత్త ప్రదేశాలు వింత వింత ప్రదర్శనలు చూపుతూ సరికొత్త జీవితంలో మళ్ళిస్తూ కాలు క్రింద మోపితే అరగిపోతుందేమోనని బయటికెళితే బంగారు వన్నెగల ఒళ్ళు ఎండకు మాడిపోతుందేమోనని సరళ కోరిన కోర్కెలు తీరుస్తూ, కోరితే కొండపైనున్న కోతినైనా పట్టి తేగల వానిలా సరళను కనురెప్పలా చూసుకోసాగాడు

ఈ సంతోష సరదాల కాలంలో లీనమైపోయిన సరళ క్రొత్త క్రొత్త పరిచయాలతో శరచ్చంద్రుని వెన్నెలలో మహానంద సముద్రంలో జలకాలాడుతూ హఠాత్‌గా మారిన తన జీవన చంచలనలో పాత గతాన్ని పూర్తిగా మరవ సాగిన సరళకు సూరిని కలలో గూడా తలవలేక పోయింది.

వారాలు, నెలలు, మహా వేగంగా ప్రవహించే నదిలా పరిగెడుతున్నాయి. సరళ ఇక మీదట తిరిగి వస్తుందని కాని, మళ్ళీ కనబడుతుందనే ఆశ పూర్తిగా నశించి పోయింది సూరిలో.

జీవితాన్ని సాగిపోయే రైలుబండి కింద పోలిస్తే ప్రయాణికులే రైలుబండి ప్రయాణంలో కలిసే స్నేహాలు కొన్ని గంటలు మాత్రమే. ఆ సాగిపోయే ప్రయాణంలో ఎక్కేవారు ఎక్కుతూ ఉంటారు, దిగేవారు దిగుతూనే వుంటారు. ఎవరి ప్రయాణం వారిదే. ఒకరి కోసం ఒకరు ఆగిపోలేరు అనుకొన్న సూరి మళ్ళీ తన ఒంటరి జీవితంలోకి అడుగు వేసి పేపర్ అమ్మడంలో నిమగ్నుడై పోయాడు.

కాలేజి పరీక్షల రిజల్ట్స్ వచ్చి న్యూస్ పేపర్ కోసం ఎగబడుతున్నారు విద్యార్థులు. పేపర్స్ అమ్మకంలో సతమతమవుతున్న సూరి తన దృష్టి ఓ వస్తువుపై పడి దిగ్భ్రాంతుడై తృళ్ళి పడ్డాడు. ఎదురుగానున్న ఓ కారులో సరళ ఎటో చూస్తూ కూర్చొని వుంది!

"సూరి చేతిలో నున్న పేపర్ మొత్తమూ నేలకూలి పోయాయి."

సరళా అని బిగ్గరగా అరచి ముందుకు పరిగెత్తాడు.

బనియన్ల తయారింపులో మా ప్రత్యేక తయారింపులు
★గాయత్రి ఫైన్_సరైన కొలత
★విస్పా ఫైన్_సరైన కొలత
★T.N.H స్పెషల్_సరైన కొలత
★హాంక్ కాంగ్_(రీసైజు)
★నైలాన్ బనియన్లు (రీసైజు)


తయారించువారు:
ది నంజప్పా హొజియరీస్ తిరుపూరు_2

కాని కాలం ఎవరికోసం ఆగదు అన్నట్టు సూరి అల్లంత దూరంలో వుండగానే సూరి పిలుపు వినిపించుకోని ఆ కారు మెల్లిగా కదలి మహా వేగంగా చాలా దూరం వెళ్ళిపోయింది. వెళుతున్న కారునే కన్నార్పకుండా చూస్తూ కొయ్యబారి అలాగే నిలబడిపోయిన సూరి ఆ కారు వెనువైపునున్న తాటికాయలాంటి అక్షరాలు కళ్ళల్లో తొణికిసలాడుతూ వుండిపోయాయి.

మాయనున్న గాయాన్ని రక్కి మళ్ళీ పుండుగా చేసినట్టు దీనగా చూస్తూ సరళకోసం వెయ్యి కళ్ళతో ప్రతి ఒక్క కారును పరీక్షిస్తూ వుండిపోయాడు సూరి.

సరళ ఇక్కడే ఉంటే తన పాత పరిచయాలు అనుభవాలు గతాన్ని గుర్తు చేస్తాయని ఎంత తొందరగా వీలుంటే అంత తొందరగా సరళ మనస్సును మార్చాలనుకున్న భూపతిగారు సరళను టూర్ అనే నెపంపై ఢిల్లీ, కలకత్తా, అజంతా, ఎల్లోరా లాంటి పెద్ద పెద్ద ప్రదేశాలను చూపుతూ మరో వైపు చదువుపై మక్కువ కలిగేలా చేశాడు

అతి గారాభంలో పెరుగుతున్న సరళకు చదువు వంటపట్టక పోగా పైగా స్కూల్‌లో అందరికన్న అందవతిననే అహంకారం ధనవంతురాలిననే గర్వం పెరుగుతున్న వయసుకన్నా మితిగా పెరగసాగాయి

నేత్రా గోచరం కాని కాలం తన పక్షాలన్ని నిమురుకుంటూ వేగంగా పరిగెడుతున్నది.

సరళ అవయవాలు పరిపక్వమై మొగ్గ వికసించినట్టు పుష్పవతి అయింది. ఆమె శరీరాంగములన్నియూ కోమలాంగములు ఉద్యాన వనాంతర్భాగంలో మకరంద

పూర్ణమైన సుగంధ తరంగాలుగా ఆమె ముఖ కమలంలో నూతన తేజస్సు నూతన క్రాంతి వెన్నెల వలయంలా వ్యాపించింది. పరికిణీపై ఓణీ వేసుకున్న సరళ మారిపోయిన రూపంతో ముగ్ధ రూపం దాల్చింది.

ఇంటింటికి పేపర్ పంచుతున్న సూరి కాలసర్పాన్ని ఆగిపోయినట్టు ఆగిపోయాడు ఎదురుగా ఆ రోజు తను సరళను చూసిన కారు గేటుపైనున్న భూపతి నిలయం అన్న పేరు చూసుకొని సరళ ఈ ఇంటిలోనే వుంటుందని నిశ్చయించుకున్న సూరి తన పని అతి వేగంగా ముగించుకొని మళ్ళీ ఆ నిలయం ముందుకు వచ్చి నిల్చున్నాడు. చాలా రోజుల తరవాత మళ్ళీ సరళను చూడాలనే అభిలాష హృదయాంతర కణ కణములోనూ వ్యాపించింది.

అప్పుడే ఓ నవ యవ్వనవతి ధరిత్రిలా లోపలినుండి నడిచి వచ్చింది. నిండైన నీల కుంతలాలలో దాగున్న ఆమె యొక్క ముఖారవిందం కమల పత్రి నిర్మిత చషకంలా నిండి అప్పుడే అరవిచ్చుకున్న మందారం మకరందాల తోరణ కట్టినట్టి సాయంత్రం పశ్చిమ దిక్కున గోచరించే అరుణకిరణలా వుంది. కరపల్లవుల్లాంటి చేతులు మందార రేఖలాంటి పెదవులు కలవలాంటి విశాల నేత్రాలు అద్దంలాంటి చెక్కిళ్ళు ఆమె శరీరంలోని యవ్వనం నెమలి పించంలా విరి విచ్చుకుని విశాల నయనాలలో రెండు ఎత్తైన రాగ విరాగాలు మబ్బుల చాటున దాగిన సూర్య చంద్రికల్లా వున్నాయి. అడుగులో అడుగులు వేసుకుంటూ రాజకళ హంసలా నడిచి వస్తుంటే ప్రతి అడుగులోనూ లలితా లావణ్యం ఉట్టిపడుతూ అతి కుసుమ కోమలాంగములన్నియూ సూరిని ప్రేక్షక మజునుగా చేశాయి.

ప్రతి ఒక్క పువ్వులోని మాధుర్య మధురిమలు చేరి ఆమెలోని ప్రతి కదలికలోను సరిగమలు పాడుతున్నాయి. ఎవరో ఈ అపురూప అప్సర సుందరి అనుకొని అలాగే రెప్ప వేయకుండా చూస్తున్న తన దృష్టేంద్రియాలు భ్రమలు వేసి వస్తున్నది సరళేనని తెలుసుకున్నాయి. సరళా ఓ సరళా...పిలిచాడు ఆనందంగా.

అయినా సరళ సూరి పిలుపును వినిపించుకోకుండ కూనిరాగాలు తీస్తూ వెళ్ళి కారు డ్రయివింగ్ సీట్లో కూర్చుంది.

సరళా, నేను, సూరిని మరచిపోయావా? అంటూ ముందుకు పరిగెత్తుకో వచ్చాడు.

సూరి ముఖంలోకి కసిగా ఓ చూపుతో విదిలికొట్టి తనే డ్రయివ్ చేసుకుంటూ వెళ్ళిపోయింది సరళ.

ఆ వాడైన చూపులు సూరి అంతర్యంలో పదునైన పిడిబాకులా గ్రుచ్చుకున్నాయి.

(సశేషం)

WITH THE BEST
COMPLIMENTS
FROM.......

PHONE: 21675

# LEELA HOSIERY MILLS

RAYAPPAPURAM EXTENSION

TIRUPUR-638601

*Manufacturers of :*

FANCY HOSIERY GOODS AND BRASSIERES.